స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

రాజన్న ఆలయం భక్తజన సంద్రం

వేములవాడ టౌన్, అక్టోబర్ 7 : శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని సోమవారం రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు ఉదయమే ధర్మగుండంలో స్నానాలు చేసి, స్వామివారి దర్శించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు గర్భగుడిలో నిర్వహించుకునే అభిషేకపూజలు, అన్నపూజలు రద్దు చేశారు. ఆలయ ఈవో వినోద్‌రెడ్డి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.14 లక్షల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. భక్తులు

ఆలయ ప్రాంగణంలో భక్తులు

20 వేలకుపైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పట్టణ సీఐ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై అంజయ్య బందోబస్తు ఏర్పాటు చేశారు.

అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ప్రజావాణికి 82 దరఖాస్తులు

దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

కలెక్టరేట్, అక్టోబర్ 7 : ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం చేయొద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం రెవెన్యూ శాఖ సమస్యలను కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా ఆయా మండల ప్రజా పరిషత్ అధికారులు, తహసీల్దార్లతో సమీక్షించారు. ప్రజావాణికి 82 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించాలి

దివ్యాంగుల కోటాలో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ కలెక్టర్‌ను వేములవాడకు చెందిన దివ్యాంగుడు గోగికారి రాము కలిశాడు. బీఏ, బీఈడీ చేశానని, కుటుంబ పోషణ తనపై ఉందని, తమ్ముడు కరోనాతో మృతి చెందాడని వాపోయాడు. వృద్ధ తల్లిదండ్రుల పోషణకు ఇబ్బందిగా ఉందని ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం ఇప్పించాలని కోరాడు.

పింఛన్ ఇప్పించాలి

తనకు పింఛన్ ఇప్పించాలని కలెక్టర్‌ను గంభీరావుపేట మండలం కొత్తపల్లికి చెందిన దివ్యాంగుడు నిమ్మ ప్రతాప్‌రెడ్డి వేడుకున్నాడు. తనకు ఎలాంటి ఆధారం లేదని, వికలాంగుల పింఛన్ ఇప్పించాలని కోరగా స్పందించిన కలెక్టర్ డీఆర్‌డీఏ అధికారులను చూడాల్సిందిగా ఆదేశించారు.

జీవనోపాధికి కల్పించాలి

తనకు వికలాంగుల పింఛన్, ట్రైస్కూటీ ఇప్పించాలని, జీవనోపాధి కల్పించాలని కలెక్టర్‌ను బోయినపల్లి మండలం కొదురుపాకకు చెందిన దివ్యాంగుడు పెంజర్ల దేవరాజు కోరాడు. తనకు ఇటీవలే యాక్సిడెంట్ జరిగి ప్రమాదంలో కుడి కాలును తొలగించారని వాపోయాడు. స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

కాటన్ అనుబంధ పరిశ్రమలను కాపాడాలి

కాటన్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక జేఏసీ నాయకులు

కాటన్ అనుబంధ పరిశ్రమల మనుగడను కాపాడాలని కాటన్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక జేఏసీ నాయకులు తాటిపాముల దామోదర్, గౌడ వాసు, పిస్క మధు, గౌడ సురేశ్, కట్టెకోల లక్ష్మీనారాయణ, గౌడ రాజు, భారత్ శ్రీనివాస్, ఏనుగుల ఎల్లయ్య కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ప్రస్తుతం కొన్ని పవర్‌లూం, అనుబంధ పరిశ్రమలు నామమాత్రంగా నడుస్తున్నాయని, కార్మికులకు సరైన ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. సిరిసిల్లలో కాటన్ అనుబంధ వస్త్ర పరిశ్రమల ద్వారా నెలకు సుమారు 75 లక్షల మీటర్ల వస్త్రం తయారు చేసే అవకాశముందన్నారు. ప్రభుత్వం కాటన్ ఆధారిత చీరలకు ఆర్డర్లు ఇస్తే కార్మికులకు ఉపాధి లభిస్తుందని వివరించారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపిస్తానని తెలిపారు.

కుంకుమ పూజలు.. అన్నదానాలు

కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 7 : తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు, అర్చనలు చేశారు. అదే విధంగా జగదాంబ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి అమ్మవారి మండపంలో గో మాత పూజలు చేశారు. అదే విధంగా మండల కేంద్రంలో డీఎక్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నదానం చేశారు.

హంస వాహనంపై అమ్మవారి విహారం

సిరిసిల్ల రూరల్ : గోమాతకు పూజలు చేస్తున్న భక్తులు

వేములవాడ టౌన్: శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా రాజన్న ఆలయంలో సోమవారం రాత్రి అమ్మవారిని హం స వాహనంపై ఉంచి ఆలయంలో ప్రదక్షిణ చేయించి, పురవీధులగుండా ఊరేగించారు. నవరాత్రోత్సవాల్లో ఐదో రోజు అమ్మవారు స్కందమాత అలంకారంతో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వేములవాడ టౌన్ : అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

కోనరావుపేట : కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

కొలనూర్ గ్రామంలో..

కోనరావుపేట: మండలంలోని కొలనూర్ గ్రామంలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వ

ఇల్లంతకుంట: అన్నదానం చేస్తున్న భక్తులు

ర్యంలో దుర్గామాత మండపంలో కుంకుమ పూజలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులు అన్నదానం చేశారు. అలాగే మామిడిపల్లి రెడ్డి యూత్, వెంకట్రావుపేట, బావుసాయిపేట గ్రామాల్లో కొలువుదీరిన దుర్గామాతల వద్ద కుంకుమ పూజ, అన్నదానం

గంభీరావుపేటలో..

గంభీరావుపేట : మండల కేంద్రంలోని హనుమాన్‌నగర్ దుర్గా మాత మండపంలో అమ్మవారికి మహిళలు సామూహిక కుంకుమార్చనలు చేశారు. అన్నదానం చేశారు.

అన్నదానం..

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని దుర్గామాతా మండపం వద్ద భక్తులు హోమం నిర్వహించగా, నర్సక్కపేటలో సామూహిక కుంకుమార్చన చేసి, అనంతరం అన్నదానం చేశారు.

దుర్గ మాత భక్తులు నగర సంకీర్తన

ముస్తాబాద్: పోతుగల గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన దర్గమాత ఉత్సవ కమిటీ భక్తులు శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా నగర సంకీర్తన నిర్వహించారు. గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన మండపంలో అన్నదానం చేశారు.

లెవన్‌టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో ..

వేములవాడ టౌన్, అక్టోబర్ 7: పట్టణంలోని వివిధ కూడళ్లలో కొలువుదీరిన దేవి మండపాలవద్ద నిర్వాహకులు ఘనంగా పూజలు చేశారు. బద్దిపోచమ్మ వీధిలోని లెవన్‌టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో చండీ హోమం ఘనంగా నిర్వహించారు. గాంధీ నగర్‌లోని అంజనీయూత్ ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారివద్ద పూజలు చేశారు. భగవంతరావునగర్, సుబ్రమణ్యనగర్‌లో కొలువుదీరిన దుర్గాదేవి మంటపం వద్ద భక్తులు అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేశారు. విశ్వబ్రాహ్మణవీధిలోగల దుర్గాదేవి మండపంవద్ద లింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

హోమం నిర్వహిస్తున్న అర్చకులు

చిప్ప శివ, చింతకుంట అక్షయ్, శివారెడ్డి, సంజయ్, రోహిత్, మ్యాన శ్రీనివాస్, బుట్టం దేవరాజు, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ టార్చ్ ర్యాలీ

కలెక్టరేట్, అక్టోబర్ 7 : తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అనుమతితో రాజన్నసిరిసిల్ల పట్టణ పౌరులు, జిల్లా అధికారులు, వివిధ జిల్లాలోని క్రీడా సంఘాలు, క్రీడాకారులు, విద్యార్థులు 'సీఎం కప్ టార్చ్' ర్యాలీలో పాల్గొనాలని జిల్లా యువజన క్రీడల అధికారి అజ్మీరా రాందాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ క్రీడలలో ఆసక్తి ఉన్న క్రీడాకారులను మారుమూల గ్రామాల నుంచి సైతం యువతను ప్రేరేపించి దీనిలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి సీఎం రేవంత్ రెడ్డి 'టార్చ్ రిలే ర్యాలీ'ని రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి కొనసాగించడానికి ఈ నెల 3న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ప్రారంభించారు. దీనిలో భాగంగా ఈనెల 8న రాజన్న సిరిసిల్ల జిల్లాలో టార్చ్ రిలే ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి రాందాస్ కోరారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, అక్టోబర్ 7 : మండలంలోని పెద్దలింగాపూర్‌లో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలకు తన వంతు సాయంగా మాజీ సర్పంచ్ గొడిసెల జితేందర్ గౌడ్ సోమవారం రూ. 7 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. మాజీ సర్పంచ్‌ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

చందుర్తి అక్టోబర్7 : జోగాపూర్ గ్రామంలో ఇండ్లలో అక్రమంగా నిల్వచేసిన పీడీఎఫ్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఏఎస్ఐ బాపు సోమవారం తెలిపారు. గ్రామంలోని గంగిరెద్దుల కాలనీలో ఐదు ఇండ్లలో అక్రమంగా బియ్యం నిల్వ చేసినట్లు సమాచారం మేరకు.. తనిఖీలు చేయగా 50 క్వింటాళ్ల బియ్యం లభ్యం కాగా, బియ్యం స్వాధీనం చేసుకొని ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

బోయినపల్లి, అక్టోబర్ 7: గ్రామ పంచాయతీల కారోబార్, మల్టీపర్పస్ వర్కర్లకు 4 రోజులు ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ప్రేమ్ చంద్ కోరారు. బోయినపల్లి రైతు వేదికలో నాలుగు రోజులుగా గ్రామ పంచాయతీల మల్టీపర్పస్ వర్కర్లకు నీటి వినియోగం, నీటి సరఫరా, పంపుసెట్ల మరమ్మతు, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాల్లోని ప్రజలకు తాగునీళ్లు అందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ అభిషేక్ రావు, సిబ్బంది ఉన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

వీర్నపల్లి, అక్టోబర్ 7: తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన మండలంలోని మద్దిమల్లలో జరిగింది. గ్రామానికి చెందిన మాజోజు సత్తయ్య భార్య మంజులతో కలిసి ఎల్లారెడ్డిపేటలోని తన కుమారుడి ఇంటికి అదివారం వెళ్లారు. సోమవారం సాయంత్రం ఇంటికి రాగా, బీరువా తాళాలు తీసి ఉండడంతో అనుమానంతో చూడగా అందులో దాచి ఉంచిన 4 గ్రాముల బంగారం, 20 తులాల వెండి, రూ. 19,500 నగదు కనిపించలేదు. చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ ఎల్లాగౌడ్ ఇంటిని పరిశీలించి, క్లూస్‌టీం ద్వారా ఆధారాలు సేకరించారు.

ఒడ్డుపై నుంచి పడి వృద్ధుడి మృతి

ముస్తాబాద్, అక్టోబర్ 7 : మండలంలోని నామాపూర్ గ్రామానికి చెందిన తాడేపు ఉప్పలయ్య (60) తన పొలంలో ఒడ్డుపై నడుస్తూ కాలు జారీ కిందపడి మృతి చెందినట్లు ఎస్సై గణేశ్ సోమవారం తెలిపారు. ఉప్పలయ్య వ్యవసాయ బావి వద్దకు కరెంట్ మోటర్‌ను బంద్ చేసేందుకు పొలం ఒడ్డు మీద నుంచి నడుస్తూ ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి చనిపోయాడని మృతుడి కుమారుడు శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆలయ ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

వేములవాడ టౌన్, అక్టోబర్ 7 : బతుకమ్మ సంబురాలు వేములవాడ పట్టణంలో ఆ రో రోజు సోమవారం అంబరాన్నంటాయి. ఊరూవాడ ఒక్కటై బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు ఆడిపాడారు. దీంతో రాజన్న ఆలయ బతుకమ్మ పాటలతో మారుమ్రోగింది. అనంతరం బతుకమ్మలను ధర్మగుండంలో, మరికొందరు మూలవాగులో నిమజ్జనం చేశారు.

బతుకమ్మ వేడుకలకు చల్మెడకు ఆహ్వానం..

వేములవాడ, అక్టోబర్ 7 : వేములవాడ పట్టణంలో జరిగే సద్దుల బతుకమ్మ వేడుకకు రావాలని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావును మున్సిపల్ పాలకవర్గం సోమవారం ఆహ్వానించింది. మంగళవారం జరిగే సద్దుల బతుకమ్మ వేడుకకు రావాలని చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, జోగిని శంకర్, నరాల శేఖర్, గోలి మహేశ్, సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థపు రాజులు ఆయనకు పూల

చల్మెడ లక్ష్మీనరసింహారావును ఆహ్వానిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, కౌన్సిలర్లు

మొక్క, ఆహ్వాన పత్రిక అందజేసి వేడుకలకు ఆహ్వానించారు.

తీవ్రవాదం పేరుతో ప్రజల హక్కులను కాలరాస్తున్నారు

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాములు

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాములు

వేములవాడ, అక్టోబర్ 7 : తీవ్రవాదం పేరు తో యుద్ధాలు చేస్తూ ప్రజల హక్కులను కాల రాస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆయన మాట్లాడుతూ ఇజ్రాయి ల్ పాలస్తీనాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలని కోరారు. యుద్ధాల వలన సామాన్య ప్రజల హక్కులు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో మృతి చెందిన సామాన్య ప్రజలకు సీపీఐ రాజన్న సిరిసిల్ల జిల్లా పక్షాన సంతాపం తెలియజేస్తున్నామన్నారు. వేములవాడ సీపీఐ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి, కోరపు క్రాంతి, కుమ్మరి లక్ష్మణ్, రాజన్న, నామాల శ్రీనివాస్, రాజు, వేములవాడ రూరల్ మండలం కార్యదర్శి శీలం నర్సయ్య, మల్లేశం, దేవరాజ్ ఉన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ప్రతిఘటించాలి

వేములవాడ రూరల్: అమెరికా అండతోనే ఇజ్రాయిల్ దేశం పాలస్తీనాపై దాడులు చేస్తోందని, దీనిని ప్రపంచం అంతా ప్రతిఘటించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం వేములవాడ మండలం మారుపాక నందికమాన్ వద్ద సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డుల ప్రదర్శించారు. సీపీఎం జిల్లా కమిటి సభ్యులు టిస్కెలాబ్ బాబు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను వినియోగించుకోవాలి

సెస్ ఏఈ కుమారస్వామి

రుద్రంగి, అక్టోబర్ 7: రైతువేదికలో నిర్వహిస్తున్న విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను మండల ప్రజలు వినియోగించుకోవాలని సెస్ ఏఈ కుమారస్వామి సోమవారం ప్రకటనలో తెలిపారు. వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని రుద్రంగి, చందుర్తి, కోనరావుపేట, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, వేములవాడ టౌన్, బోయిన్‌పల్లి మండలాలకు చెందిన సెస్ విద్యుత్ వినియోగదారుల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9న మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మానసిక ఆరోగ్యంతోనే ఆనంద జీవితం

కలెక్టరేట్, అక్టోబర్ 7 : పరిపూర్ణమైన మానసిక ఆరోగ్యంతోనే ఆనంద జీవితం కలుగుతుందని తెలంగాణ సైకాల జిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎజ్రా మల్లేశం, రిసోర్స్ పర్సన్ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ గాలిపల్లి నాగేశ్వర్ తెలిపారు. ప్రపంచ మానసిక దినోత్సవం సందర్భంగా నగరంలోని భగత్‌నగర్‌లో గల సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్‌లో తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయసు పెరుగుతున్న కొద్దీ ప్రతికూల ఆలోచనలు తలెత్తుతాయని, వాటిని సానుకూలంగా మార్చుకొని జీవితాన్ని ముందుకు కొనసాగించాలని సూచించారు. సైకాలజిస్ట్ అనురాధ, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సముద్రాల జనార్దన్‌రావు పాల్గొన్నారు.

రాజన్న ఆలయాన్ని తనిఖీ చేసిన ఈవో

వేములవాడ టౌన్, అక్టోబర్ 7 : రాజన్న ఆలయానికి సంబంధించిన వివిధ విభాగాలను సోమవారం ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆలయానికి సంబంధించిన లడ్డూ కౌంటర్, ప్రోటోకాల్ కార్యాలయం, క్యూలైన్‌లు, కోడె బుకింగ్ కౌంటర్లను తనిఖీ చేశారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకుడు తిరుపతిరావు, ప్రోటోకాల్ పర్యవేక్షకుడు అశోక్, ఇన్‌చార్జి ఎడ్ల శివసాయి ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ నవకోటి మునుస్వామి S/o. కొమరెల్లి, రాచర్ల బొప్పాపూర్, బొప్పాపూర్ గ్రామం ఎల్లారెడ్డిపేట మండలం , రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 242, చ||గ|| మరియు దీని సర్వేనెం. 114, ముష్టిపల్లి గ్రామం , వేములవాడ మండలం రాజన్న సిరిసిల్లా జిల్లా లో కల దానిని నాక్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఎలాంటి హక్కులు కాని ఆక్షేపనలు కానీ వ్యాజ్యములు ఉన్నచో. ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది : 07-10-2024 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1. వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

దళితబంధు రెండో విడుత నిధులు విడుదల చేయండి

- ధర్మ సమాజ్ పార్టీ నాయకుల ధర్నా

దళిత బంధు రెండో విడుత నిధుల విడుదల కోసం హుజూరాబాద్‌లో ధర్నా చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 7 : దళిత బంధు రెండో విడుత నిధులు వెంటనే విడుదల చేయాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి చిలువేరు శ్రీకాంత్ మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గంలో దళితబంధు రెండో విడుత నిధుల విడుదల కోసం పోరాడుతున్న కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. రెండేళ్ల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం హుజూరాబాద్ నియోజకవర్గాన్ని దళితబంధు పథకానికి పైలట్ ప్రాజెక్టు కింద ఎంచుకున్నదని, రెండో విడుత నిధులు లబ్ధిదారుల అకౌంట్లలో ఉన్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకుండా ఆపిందని మండిపడ్డారు. వెంటనే నిధులు విడుదల చేసి పేద దళితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ నేత్రాలు దానం

హుజూరాబాద్ టౌన్(సైదాపూర్), అక్టోబర్ 7 : విధినిర్వహణలో గుండెపోటుతో హఠాన్మరణం చెందిన హుజూరాబాద్ ఆర్టీసీ డిపో డ్రైవర్ సైదాపూర్ మండలం దుద్దెనపల్లికి చెందిన ఠాకూర్ రమేశ్‌సింగ్ నేత్రాలను ఆయన కుటుంబ సభ్యులు దానం చేశారు. పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా చూపులేని వారి జీవితాల్లో వెలుగు నింపవచ్చనే ఉద్దేశంతో రమేశ్‌సింగ్ భార్య మంజుల భాయి, ముగ్గురు కుమార్తెలు నేత్రదానానికి అంగీకరించారు. ఈ మేరకు తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా ప్రతినిధి ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది, ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ నిపుణులు రమేశ్‌సింగ్ నేత్రాలు నేత్రాలు సేకరించారు.

సరికొత్త ఫీచర్లతో ఎల్ఐసీ పాలసీలు

విద్యానగర్, అక్టోబర్ 7: బీమా నియంత్రణ ప్రాధికార సంస్థ ఐఆర్‌డీఏఐ ఆదేశాల మేరకు ఈ నెల 1 నుంచి పాలసీదారులకు మ రింత సౌకర్యవంతమైన ఫీచర్లతో ఎల్ఐసీ తమ పాలసీలను సరికొత్తగా తీసుకొచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్‌వీ ప్రసాద్‌రావు, రీజినల్ మేనేజర్ బ్యాంక్ అష్యూరెన్స్ శ్రీ రాజీవ్ బిశ్వాస్, రీజినల్ మేనేజర్ లీగల్ శరవనణ్‌తో కలిసి ఎల్ఐసీ పాలసీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ఇప్పుడు కేవలం ఒక సంవత్సరం ప్రీమియం కట్టిన తర్వాత కూడా పాలసీని ఎలాంటి నష్టం లేకుండా సరెండర్ చేసుకోవచ్చని, ఇది ఎంతో మేలైన ఫీచర్ అని ఆయన తెలిపారు. బ్యాంక్ అష్యూరెన్స్ రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ కరీంనగర్ డివిజన్ గత, ఈ సంవత్సరం వ్యాపారంలో మంచి ప్రగతిని సాధించిందని అభినందించారు. లీగల్ రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ ఎన్ని పోటీ సంస్థలు ఉన్నప్పటికీ ఎల్ఐసీ ఇచ్చే నమ్మకమైన సేవ, క్లెయిమ్‌ల పరిష్కారంలో ఎవరూ సాటి రారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్‌కే శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ రాజేశ్ ఖన్నా, డివిషనల్ మేనేజర్ నారాయణరావు, రఘు, ప్రొడక్ట్ మేనేజర్ పాండురంగారావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పాలసీలను ఆవిష్కరిస్తున్న ఎల్ఐసీ అధికారులు

తాగు నీటి సహాయకులకు శిక్షణ పూర్తి

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 7 : నాలుగు రోజుల నుంచి ఇస్తున్న గ్రామీణ తాగు నీటి సహాయకుల శిక్షణ సోమవారం పూర్తయినట్లు ఎంపీడీవో సత్తయ్య తెలిపారు. ఇంటింటికీ తాగు నీరు పకడ్బందీగా ఇచ్చేందుకు తాగునీటి సహాయకులకు పలు అంశాలపై శిక్షణ అందించారు. శిక్షణ పూర్తయిన సందర్భంగా వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఏఈలు అనిల్, సంతోష్, వీర్నపల్లి ఎంపీడీవో రఘురాం తదితరులు ఉన్నారు.

శ్రీకృష్ణ మందిర నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 7: తంగళ్లపల్లి మండలం పాపయ్యపల్లెలో కొనసాగుతున్న శ్రీకృష్ణ మందిర నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని యాదవ సంఘ జిలా అధ్యక్షుడు మీరాల భాస్కర్ యాదవ్ అన్నారు. సోమవారం శ్రీకృష్ణ మందిరం నిర్మాణ పనుల్లో భాగంగా స్లాబ్ పనులు ప్రారంభించారు. జిల్లా యాదవ సంఘ గౌరవ అధ్యక్షుడు జగ్గాని మల్లేశంయాదవ్, యాదవ సంఘ అధ్యక్షుడు నక్క తిరుపతియాదవ్, తంగళ్లపల్లి మండలాధ్యక్షుడు మల్లేశంయాదవ్, తదితర సభ్యులు ఉన్నారు.

యువకుడి రిమాండ్

రుద్రంగి, అక్టోబర్ 7 : మండలకేంద్రంలో గంజాయితో పట్టుబడిన యువకుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెంకటేశ్వర్లు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి శ్రీధర్ (24) కొంతకాలంగా గంజాయికి బానిసై గంజాయిని కొనుగోలు చేసి తాగగా, మిగిలిన గంజాయితో వేములవాడ నుంచి ఆర్మూర్ వెళ్తుండగా మార్గమధ్యంలో సమాచారం మేరకు.. రుద్రంగి ఎస్ఐ అశోక్ సిబ్బందితో కలిసి శ్రీధర్‌ను పట్టుకొని పంచనామా నిర్వహించి, అతని వద్ద ఉన్న 70 మిల్లీ గ్రాములు గంజాయి, తాగేందుకు ఉపయోగించే పైపు, మోటర్‌సైకిల్‌ను పట్టుకొని సీజ్ చేసి, శ్రీధర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.